

# దేవుణ్ణి తెలుసుకోవడం ఎలా?

దేవుణ్ణి గురించిన కొన్ని సత్యాలు తెలుసుకోవడం సాధ్యమే. ఆయన జ్ఞానం, ఆయన శక్తి ఆయన చేసిన సృష్టిలో కనిపిస్తున్నాయి. అయితే ఆయన్ను గురించి సరైన అవగాహన రావాలంటే ఆయన తన గురించి ఏమి చెప్పాడో దాన్ని అంగీకరించాలి. తన వాక్కు అయిన బైబిలులోని లోపరహిత మార్గం ద్వారా ఆయన తనను వెల్లడిపరచుకున్నాడు.

## ఒకే దేవుడు

దేవుడొక్కడే అని బైబిలు స్పష్టంగా బోధిస్తున్నది. పాత, కొత్త నిబంధన గ్రంథాలు రెంటిలోనూ ఈ సత్యం ప్రకటితమయింది. "పైనున్న ఆకాశమందును క్రిందనున్న భూమియందును యెహోవాయే దేవుడనియు, మరియొక దేవుడు లేడనియు నేడు నీవు ఎరిగి జ్ఞాపకమునకు తెచ్చుకొనుము" (ద్వితీ 4:39).

కొత్త నిబంధన గ్రంథంలో మార్కు ప్రకటిస్తున్నాడు, "ఆయన అద్వితీయుడనియు, ఆయనతప్ప వేరొకడు లేడనియు నీవు చెప్పిన మాట సత్యమే" (మార్కు 12:32). యాకోబు "దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు, ఆలాగు నమ్ముట మంచిదే" (యాకోబు 2:19) అంటున్నాడు. పౌలు, "దేవుడొక్కడే; దేవునికిని నరునికిని మధ్యవర్తియు ఒక్కడే" (1 తిమోతి 2:5) అని వ్రాశాడు.



## దేవుని ఏకాత్మకత

మనిషి ఒక్కడే అనే భావన కంటే దేవుడు ఒక్కడే అన్నది భిన్నమైనది. మనిషి రెండు ప్రదేశాలలో ఒకే సమయాలలో ఉండలేదు. దేవుడు ఉండగలడు. సృష్టికర్త దేవుడు, ప్రకృతి నియమాలను చేసినవాడు తానే భౌతిక, గణిత శాస్త్ర నియమాలకు కట్టుబడనవసరం లేదు.

పరలోకంలో తన సింహాసనం మీదా, ఇక్కడ భూమి మీదా ఒకే సమయంలో ఉండాలనుకుంటే అది సాధ్యమేనా? తప్పకుండా. క్రీస్తు ఈ లోకానికి వచ్చినప్పుడు ఆయన చేసింది అదే. దేవుడు పరలోకంలో ఉన్నాడు, అదే సమయంలో యేసుక్రీస్తుగా ఇక్కడ కూడా ఉన్నాడు.

## యేసు ఎవరు?

యేసును దేవుని కుమారుడు అని నిర్ణయించినది క్రైస్తవులు కాదు, దేవుడే. దేవుడు గాబ్రియేలు దూతను మరియ వద్దకు పంపి ఆమె కన్యగా ఉండగానే గర్భం ధరించి యేసును కంటుందని చెబుతూ ఇలా అన్నాడు, "ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును" (లూకా 1:32).

యేసుకు బాప్తిస్మిమిచ్చినపుడు, పరలోకం తెరుచుకుని, ఆకాశవాణి ఇలా పలికింది, "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు; ఈయనయందు నేనానందించుచున్నాను" (మత్తయి 3:17). ఈ కుమారత్వం ఆధ్యాత్మికమైనది.

ఇంగితమున్న ఎవరూ దేవునికి భార్యలు, ఉంపుడుగత్తెలు ఉన్నారని భావించరు. అది దైవదూషణ క్రిందికి వస్తుంది.

## తెలుసుకొనడమెలా?

దీన్నిబట్టి యేసు మానవమాత్రుడు కాదని మనం గ్రహించడం. "ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" అని బైబిలు చెబుతున్నది (కొలస్సీ 2:9). "ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమయ్యెను" (1 తిమొతి 3:16) అని కూడా రాసి ఉంది. మనకోసం యేసు మనిషిగా వచ్చాడు.

మిత్రమా, దేవుణ్ణి తెలుసుకోవాలని ఉందా? ఆయన వాక్కు అయిన బైబిలు ద్వారా మాత్రమే, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మాత్రమే తెలుసుకోగలవు.

క్రైస్తవ సత్య గ్రంథశాల
ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201